క్లుప్తంగా

వైద్యరంగానికి పెద్ద పీట

పెడన: వైద్య రంగానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని కౌన్సిలర్ కటకం ప్రసాద్ అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని ఆరో సచివాలయంలో గురువారం అర్హులకు ఆరోగ్యశ్రీ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం కృష్ణా జిల్లా అధ్యక్షుడు అయూబ్ ఖాన్, కౌన్సిలర్ మెట్ల గోపి ప్రసాద్, నేతలు రౌతులప్రసాద్, ఎండీ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి శాంతి కల్యాణం

అవనిగడ్డ: స్థానిక లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి శాంతి కల్యాణం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పుష్యశుద్ధ పూర్ణిమ పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త పోతురాజు భాస్కరరావు, ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

ఆర్థిక సాయం అందజేత

గూడూరు: రాయవరంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కోలపల్లి నాంచారయ్య మట్టిఖర్చుల కోసం మృతుడి భార్య వెంకటేశ్వరమ్మకు గురువారం పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల బాలకృష్ణ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సీఈవో ఆకురాతి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

■ పెడన: కొంగంచర్ల గ్రామానికి చెందిన మెరుగుమాల కోటేశ్వరరావు ఇటీవల చనిపోవడంతో అతని కుటుంబానికి గురువారం రూ.10వేల నగదును మట్టి ఖర్చుల నిమిత్తం అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ తిక్కిశెట్టి వెంకటసీతారామప్రసాద్‌బాబు, మాజీ ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, సభ్యులు పైడేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్‌కు అభినందన



ఘంటసాల(అవనిగడ్డ): దేవరకోటకు చెందిన వలంటీర్ కొడాలి జోత్స్నను ఎంపీడీవో అనూహ్య అభినందించారు. మండలంలో కుల గణన కార్యక్రమాన్ని అందరికంటే జోత్స్న త్వరగా పూర్తి చేసింది. గురువారం ఎంపీడీవో.. వలంటీర్‌ను, సచివాలయ ఇంజినీర్ అసిస్టెంట్ సంధ్యని అభినందించారు.

29 నుంచి విద్యుత్ సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ

మచిలీపట్నంటౌన్: స్థానిక పంపుల చెరువు వద్ద ఉన్న ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యాన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు మచిలీపట్నం సబ్‌డివిజన్ ఈఈ మన్నెం భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూడు రోజులూ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

వైభవంగా పుష్పయాగం

బంటుమిల్లి: జానకిరామపురంలో శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి గురువారం పుష్పయాగాన్ని భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. వీరుబొట్ల కుటుంబ సత్యనారాయణశాస్త్రి వేద మంత్రాల మధ్య యాగం జరిగింది. సహస్రనామ పూజలను ట్రస్టీ దేవానంద్ దంపతులు నిర్వహించారు.

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సీఐలు


కోనేరుసెంటర్: ఇటీవల కృష్ణా జిల్లాకు బదిలీపై వచ్చిన పలువురు సీఐలు కృష్ణా ఎస్పీ జాషువను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. వారిని ఎస్పీ అభినందించారు. ఆయన్ను కలిసిన వారిలో ఎం నాగదుర్గారావు (గుడివాడ -2 టౌన్), జి శ్రీనివాస్‌యాదవ్ (ఆర్‌పేట), సీహెచ్ విద్యాసాగర్ (ఇనగుదురుపేట), ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వరరావు (పీసీఆర్), ఈ రమణమ్మ (గుడివాడ సీఈసఎస్) ఉన్నారు.

ముమ్మరంగా కుల గణన

కోసూరువారిపాలెం(మోపిదేవి): మండలంలోని కోసూరువారిపాలెంలో గురువారం కుల గణన చేశారు. తెల్లవారు జామునుంచే సచివాలయ అధికారి, వలంటీర్ ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు.

■ నాగాయలంక: 16 సచివాలయాల పరిధిలో 55.98శాతం గృహాలలో కులగణన వివరాల సేకరణ పూర్తి అయినట్లు గురువారం ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్, ఈఓపీఆర్డీ కె.అప్పల నరసమ్మ చెప్పారు.

పాఠశాలకు విరాళం



మోపిదేవి: స్థానిక జెడ్పీ పాఠశాల ఏ పూర్వ విద్యార్థులు చుండూరు రాజేంద్రప్రసాద్, భీమ సుందర్లాల్, రాజశేఖర్ తమ తండ్రి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం రూ.1,50,116 విరాళాన్ని గురువారం హెచ్‌ఎం జయంతికి అందజేశారు. సోలార్ ఎక్విప్‌మెంట్‌కు విరాళాన్ని వినియోగించనున్నట్లు హెచ్‌ఎం తెలిపారు.

చకచకా..

- మచిలీపట్నంలో సర్వజన ఆస్పత్రి అభివృద్ధి
- రూ.2 కోట్లతో ఆవరణలో సిమెంట్ రోడ్లు
- పైప్‌లైన్లు, షెడ్ల ఏర్పాటు



అభివృద్ధి చేసిన ఓపీ కౌంటర్



మచిలీపట్నం జీజీహెచ్‌లో వార్డుల వైపు నిర్మించిన సిమెంట్ రోడ్డుపై గట్టు కట్టి నీరు నిలిపిన దృశ్యం

మచిలీపట్నంటౌన్: ఆరోగ్యప్రదాయిని అయిన జిల్లా సర్వజన ఆసుపత్రి అభివృద్ధి పథంలో పయనిస్తోంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యం సామాన్యుడి హక్కు అంటూ వైద్యరంగానికి అధిక ప్రాధాన్యమిస్తోంది. కావాల్సిన నిధులను కేటాయిస్తూ రాష్ట్రంలో ఆస్పత్రులకు కొత్త రూపు తీసుకొస్తోంది. దీనికి తార్కాణం మచిలీపట్నంలోని సర్వజన ఆసుపత్రి. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మచిలీపట్నానికి వైద్య కళాశాల వచ్చింది. దీంతోపాటు ఇక్కడ ప్రభుత్వ హాస్పటల్‌ను జిల్లా సర్వజన ఆసుపత్రిగా మార్చు చేశారు. దీంతో ఇక్కడ అదనపు వసతులతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ రోజుకు సుమారు 600 ఓపీ ఉంటుంది. సుమారు 450 బెడ్లు ఉన్నాయి. ఇక్కడ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇతర సిబ్బంది 150 మంది వరకూ ఉన్నారు. ఇక్కడ 20 విభాగాలు వైద్యసేవలు అందుతున్నాయి. లేబొరేటరీ సౌకర్యం ఉంది.

తొలగనున్న ముంపు సమస్య

గత ఏడాది డిసెంబరు 18వ తేదీన ఆస్పత్రిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) శంకుస్థాపన చేశారు. ఆసుపత్రి ఆవరణ చాలా పల్లంగా ఉంది. దీంతో చిన్నపాటి వాన కురిసినా ఆవరణ నీట మునుగుతుండేది. దీంతో రోగులు, వారి సహాయకులు, వైద్యులు, సిబ్బంది ఇబ్బంది పడుతుండేవారు. వీరి అవస్థలు తొలగించడానికి ప్రభుత్వం రూ. 2 కోట్ల నిధులను కేటాయించింది. వీటితో ఆసుపత్రి ఆవరణను మెరక చేస్తున్నారు. సుమారు 5 అంగుళాల ఎత్తులో సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. దీంతో ముంపు సమస్య తొలగనుంది.

ఇతర అభివృద్ధి పనులు

ఆసుపత్రిలో పైప్‌లైన్లు, పలు ప్రాంతాల్లో షెడ్లు, మార్చురి అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నారు. భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఓపీ చీటీల విభాగాన్ని ఆసుపత్రి భవనాల్లోకి మార్చారు. ఓపీ చీటీల విభాగాన్ని అభివృద్ధి చేశారు.

ఎన్‌ఎంసీ నిబంధనల ప్రకారం అభివృద్ధి

నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎంసీ) నిబంధనల ప్రకారం ఆస్పత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నాం. మెడికల్ కళాశాల విద్యార్థులు రెండో సంవత్సరానికి వచ్చేటప్పటికి ఆస్పత్రిలో వారికి అవసరమయ్యే వసతులు ఏర్పాటు చేస్తున్నాం.



– జీఎస్ రమేష్‌కుమార్, జీజీహెచ్ సూపరింటెండెంట్

బీఎల్వో శ్రీనివాసరావుకు అభినందన

మోపిదేవి: ఉత్తమ ఎలక్షన్ సూపర్‌వైజర్, బీఎల్వోగా ఎంపికైన మోపిదేవి శ్రీనివాసరావును తహసీల్దార్ కె. నవీన్‌కుమార్ అభినందించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఉత్తమ బీఎల్వోకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సూపర్‌వైజర్ శ్రీనివాసరావుతో పాటు ఉత్తమ బీఎల్వోలుగా ఎంపికైన కొక్కిలిగడ్డ నాగేశ్వరావు, మత్తి గోపాలకృష్ణప్రసాద్, గొరిపర్తి సుధాకర్‌కు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఎంఆర్‌ఐ సునీల్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది

గంగానమ్మకు ప్రత్యేక పూజలు

మచిలీపట్నంటౌన్: రేవతి సెంటరులో శ్రీ గంగానమ్మ దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అంకం రాజు భాస్కరశర్మ అర్చకత్వంలో కొర్రపాటి శ్రీనివాస్, శ్రీదేవి దంపతులు చెరకురసం, పంచదార, తేనె మొదలైన ద్రవ్యాలతో అభిషేకం చేశారు.

ఓటు వజ్రాయుధం



ప్రతిజ్ఞ చేయిస్తున్న పెడన ఈఆర్వో రాజ్యలక్ష్మి



గూడూరులో సీనియర్ ఓటర్లను సత్కరిస్తున్న తహసీల్దార్ బి.విజయప్రసాద్

పెడన: ఓటు వజ్రాయుధమని, ఓటరుగా గర్వించదగ్గ విషయమని పెడన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ముడా వైస్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక భట్ల జ్ఞానకోటయ్య జెడ్పీ హెచ్‌ఎస్‌లో గురువారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని సీనియర్ సిటిజన్స్, వికలాంగులను సత్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. హాజరైన వారితో పవిత్రమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ సిటిజన్స్ ఐదుగురిని, దివ్యాంగులు నలుగురిని సన్మానించారు. వ్యాస రచన, డ్రాయింగ్, వకృత్వ, పాటల పోటీల్లో నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈఆర్వో, పెడన తహసీల్దార్ మధుసూదనరావు, గూడూరు తహసీల్దార్ విజయ్‌ప్రసాద్, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ ఏసుబాబు, ఎన్నికల విభాగం డీటీ కల్పన, ఆర్‌ఐలు మణికుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

■ పట్టణంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని వార్డు సచివాలయంలో ఓటరు దినోత్సవం పురస్కరించుకుని సీనియర్ సిటిజన్లను సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కటకం ప్రసాద్, మెట్ల గోపీ, వైఎస్సార్ సీపీ విభాగం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, మల్లి పాల్గొన్నారు.

■ నందమూరు శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రధాన మంత్రి మోదీ సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కుమార్‌బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబా, ప్రిన్సిపాల్ బీఆర్ఎస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ గూడూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.విజయప్రసాద్ సీనియర్ ఓటర్లను సత్కరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సెంటరులో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. మల్లవోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఓటరు సన్మాన కార్యక్రమం జరిగింది.

నాగాయలంక: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ జె.విమలకుమారి పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని మండల రెవిన్యూ శాఖ ఆధ్వర్యాన నాగాయలంకలో ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ప్రధాన కూడలిలో భారీ మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రజలతో ఓటు హక్కుపై తహసీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు. ఎంఈఓ అన్నపరెడ్డి రామారావు, రీసర్వే డి.టి నిరీష, ఎంపీడీఓ సూపరింటెండెంట్ జేకే రామ్‌కుమార్, వీఆర్వోల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తలగడదీవి గంగాధర సాయిబాబు, సనకా జనార్దనరావు పాల్గొన్నారు.

నాగాయలంక: జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో నాగాయలంక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌కు చెందిన నలుగురు విద్యార్థులు 11 బహుమతులు గెల్చుకున్నారని హెచ్.ఎం కసిరెడ్డి శాంతకుమారి గురువారం తెలిపారు. కృష్ణా జిల్లా స్థాయిలో జరిగిన చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వం, పాటలు పోటీల్లో నాలుగు, అవనిగడ్డ నియోజకవర్గం స్థాయిలో ఏడు బహుమతులు గెల్చుకున్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన వారిలో పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న మత్తి వెంకట లిప్సిక, నాయుడు యశ్వంత్, ఎనిమిదో తరగతి చదువుతున్న పొనుగుమాటి హాసిని, మాదివాడ రిత్వికలు ఉన్నారు.



నాగాయలంక మెయిన్ సెంటర్‌లో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ



అవనిగడ్డ నియోజకవర్గ స్థాయిలో బహుమతి పొందిన దృశ్యం

మోపిదేవి: నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు తహసీల్దార్ కె. నవీన్‌కుమార్ బహుమతులు అందజేశారు. మోపిదేవి జెడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చిరువోలు జ్ఞాన ప్రసన్న సాయి(వ్యాసరచన), దాసి భ్యులా (వకృత్వ), చిత్ర తేజశ్విని(డ్రాయింగ్), కందుల మహేష్(పెయింటింగ్), కారుమూరి షణ్ముఖ(ఏకపాత్రాభినయం) విజయం సాధించినట్లు సిబ్బంది తెలిపారు.

కోడూరు: మండలంలోని 48వ పోలింగ్ బూత్ వద్ద బీఎల్వోలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. సీనియర్ ఓటర్లను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. నూతనంగా ఓట్లు మంజూరైన వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించి, ప్రతిజ్ఞ చేశారు. కోడూరు బూత్ వద్ద ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి చేతుల మీదగా బహుమతులు పంపిణీ చేశారు. తహసీల్దార్ షేక్ లతీఫ్‌పాషా, డీటీ పద్మప్రియ, ఆర్‌ఐ సుభాషిణి పర్యవేక్షించారు.

చల్లపల్లి: స్థానిక గ్రామ పంచాయతీలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ఆధ్వర్యంలో సీనియర్ ఓటర్లకు సన్మానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోపాలకృష్ణ, పంచాయతీ ఈఓ పేర్ని మాధవేంద్రరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాలు

ఉప్పాల హారిక, రాము



కప్పలదొడ్డి క్లస్టర్‌లోని డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న ఉప్పాల హారిక, రాము

గూడూరు: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, వైఎస్సార్ సీపీ 'పెడన' ఇన్‌చార్జి ఉప్పాల రాము పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నిధుల విడుదలను పురస్కరించుకుని గూడూరు మండలం కప్పలదొడ్డిలో డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హారిక, రాము మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అత్యధిక శాతం మహిళలకు లబ్ధి చేకూర్చేలా రూపొందించారన్నారు. గూడూరు మండలంలో 1,026 స్వయం సహాయక సంఘాలు ఉండగా నాలుగు విడతల్లో కలిపి రూ.45.20కోట్లు లబ్ధి చేకూర్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ మోటేపల్లి రత్నారావు, ఏపీఎస్ఎఫ్‌సీ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, ఆర్బీకే చైర్మన్ ఫైజుల్ రహ్మాన్, పార్టీ నాయకులు పర్లం పెదబాబు, గొరిపర్తి రవికుమార్, సర్పంచి యక్కల మాధవి, వైస్ ఎంపీపీలు నేతల కుటుంబరావు, పిచ్చుక గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు డ్వాక్రా అక్కచెల్లెమ్మలతో కలిసి మహానేత వైఎస్సార్ ప్రతిమకు పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

మర్యాదపూర్వక కలయిక



మంత్రి జోగి రమేష్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న చేవేంద్ర పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరావు

పెడన: చేవేంద్ర పీఏసీఎస్ చైర్మన్‌గా నల్లమోతు శ్రీనివాసరావు గురువారం ఎన్నికకావడంతో విజయవాడలోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. మంత్రి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పార్టీ పెడన మండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, నేతలు గరికిపాటి వెంకటరామానాయుడు, సాంబశివరావు, ఎంపీటీసీ అంకెం గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పేదల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్

పెడన: రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అందులో భాగంగా వారికి రిజిస్ట్రేషన్ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటూ పకడ్బందీగా చేయాలని పెడన సబ్ రిజిస్ట్రార్ ఆర్ఆర్ శేఖర్ చెప్పారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం గ్రామ సచివాలయాలకు చెందిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రిజిస్ట్రేషన్‌పై ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు జిల్లా రిజిస్ట్రార్ ఆదేశాలతో మండలంలోని గ్రామ సచివాలయాల్లో గ్రేడ్-5 కార్యదర్శులకు, వీఆర్వోలకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రిజిస్ట్రేషన్ ఎలా చేయాలని, డాక్యుమెంట్లు ఎలా ఉండాలనే దానిపై శిక్షణ ఇస్తున్నామన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



బ్యాడ్మింటన్ ప్రథమస్థానం సాధించిన ఆర్టీసీ కాలనీ జట్టు

మచిలీపట్నంటౌన్: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో రెండో రోజు గురువారం మచిలీపట్నం నియోజకవర్గస్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక నోబుల్ కళాశాల ఆవరణలో ఖోఖో పోటీలు నిర్వహించగా, బాలభవన్‌లో బాడ్మింటన్ పోటీలు జరిగాయి. వీటిని మచిలీపట్నం నియోజకవర్గ ఆడుదాం ఆంధ్రా ఇన్‌చార్జ్ రమేష్ కుమార్, మచిలీపట్నం మండల ఇన్‌చార్జ్ గంగాధర్ పర్యవేక్షించారు. బాడ్మింటన్ పోటీల్లో మహిళా విభాగంలో కొబ్బరితోట-2, సర్కిల్‌పేట-2, భోగిరెడ్డిపల్లి జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. పురుషుల బాడ్మింటన్‌విభాగంలో ఆర్టీసీ కాలనీ, రాజుపేట-1, అరిసేపల్లి జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించాయి. ఖోఖో మహిళా విభాగంలో గిలకలదిండి, జవ్వారుపేట-2, తాళ్లపాలెం జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందాయి. పురుషుల ఖోఖో విభాగంలో రాజుపేట-1, చిన్నాపురం, కొబ్బరితోట-2 జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. వీరికి నగదు బహుమతులను అందజేయనున్నారు. ప్రథమస్థానంలో నిలిచిన జట్లు జిల్లా స్థాయి పోటీల్లో స్థానం సంపాదించాయి.

మద్యం విక్రయదారుల అరెస్ట్

కోనేరుసెంటర్: మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వారిని బందరు రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. బందరు రూరల్ పోలీసులు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా దాడులు చేశారు. దాడుల్లో ఎన్ గొల్లపాలెంకు చెందిన ఓ వ్యక్తి ఏడు లిక్కర్ బాటిళ్లతో కనిపించగా అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని నుంచి బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రుద్రవరానికి చెందిన మరో వ్యక్తి 15 లిక్కర్ బాటిళ్లతో వెళ్తుండగా అనుమానం వచ్చిన పోలీసులు అతన్ని సోదా చేసి సదరు సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై పద్మ తెలిపారు.

■ కృత్తివెన్ను: కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల సరిహద్దులో అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గణేష్‌కుమార్ తెలిపారు. సరిహద్దులోని పల్లెపాలెం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తుండగా మద్యం తరలిస్తున్న వ్యక్తి వద్ద నుండి 40 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

■ పెడన: నందమూరు నివాసి వి.రాజారావు వద్ద 40 క్వార్టర్ మద్యం సీసాలు కలిగి ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. సీఐ హబీబ్‌బాషా, రైటర్ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్, హోంగార్డు డిష్యుండిష్యుం

కోనేరుసెంటర్: మద్యం మత్తులో ఉన్న ఓ హోం గార్డు.. హెడ్ కానిస్టేబుల్ మధ్య దాడి, ప్రతి దాడులు జరిగిన ఘటన మచిలీపట్నంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మచిలీపట్నం మాచవరానికి చెందిన ఓ మహిళ స్థానికుడైన హోంగార్డు కొండయ్యకు మధ్య బుధవారం రాత్రి డబ్బుల విషయంలో వివాదమేర్పడింది. ఆమె 100కు ఫోన్ చేసి హోంగార్డుపై ఫిర్యాదు చేసింది. చిలకలపూడి హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లాడు. కొండయ్యను స్టేషన్‌కు రావాలని ఆదేశించాడు. మద్యం మత్తులో ఉన్న హోంగార్డు.. శ్రీనివాసరావుతో ఘర్షణకు దిగాడు. వారిద్దరూ ఒకరిపై ఒకరు దాడికి దిగారు. స్థానికులు హోంగార్డును బలవంతంగా స్టేషన్‌కు పంపారు. అక్కడ మళ్లీ హెడ్‌కానిస్టేబుల్‌తో ఘర్షణకు దిగాడు. విషయం తెలుసుకున్న చిలకలపూడి సీఐ సతీష్ హుటాహుటిన స్టేషన్ వద్దకు చేరుకుని హోంగార్డును అదుపులోకి తీసుకున్నారు. స్పెషల్‌బ్రాంచ్ సీఐ రమణ వివరాలు తెలుసుకున్నారు. మహిళ ఫిర్యాదుతో హోంగార్డు కొండయ్యపై చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఘటనపై విచారణ అనంతరం నివేదికను పరిగణలోకి తీసుకుని ఎస్పీ చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.

సంక్షిప్త వార్తలు

■ **హ్యుండాయ్ క్రీటా న్యూ వెర్షన్ వాహనం విడుదల**



వాహనాన్ని విడుదల చేస్తున్న రమణారావు, రామారావు, భాస్కర్

చిలకలపూడి(మచిలీపట్నం): కుశలవ హ్యుండాయ్ షోరూమ్‌లో హ్యుండాయ్ క్రీటా న్యూ వెర్షన్ వాహనాన్ని గురువారం ప్రారంభించారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్లు కె.రామారావు, కె.రమణరావు ఈ వాహనాన్ని మార్కెట్‌లోకి విడుదల చేశారు. షోరూమ్ మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ మోడల్‌ను మార్పు చేసి 360 డిగ్రీలు కనిపించేలా కెమెరా, సన్ రూఫ్ తదితర సదుపాయాలతో రూ. 10,99,000తో ధర మొదలవుతుందని తెలిపారు. టెస్ట్ డ్రైవ్ చేయాల్సిన వారు తమ షోరూమ్‌ను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు సాయిరామ్, క్రాంతి, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

■ **తోటి పెన్షనర్ల సాయం**

మచిలీపట్నంటౌన్: పెన్షనర్ మృతి చెందడంతో తోటి పింఛనుదారులు ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. స్థానిక 36వ డివిజన్‌కు చెందిన మట్టా బాబూరావు అనే వైఎస్సార్ సామాజిక పింఛన్ లబ్ధిదారుడు ఇటీవల మరణించాడు. తోటి పెన్షనర్లు రూ. 100 చొప్పున సేకరించి వచ్చిన రూ. 31 వేల మొత్తాన్ని బాబూరావు భార్య మాణిక్యంకు గురువారం అందజేశారు. కార్పొరేటర్ మాచవరపు రాంప్రసాద్, పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు దమ్ము కేశవరావు, వలంటీర్ మట్టా గంగాధరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కొమ్ముకూరి ప్రదీప్‌కుమార్, బొడ్డు రాజశేఖర్, జుజ్జువరపు యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

■ **బాధిత కుటుంబాలకు పరామర్శ**



కొక్కిలిగడ్డలో వెంకటేశ్వరరావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

మోపిదేవి: పలు బాధిత కుటుంబాలను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. వైఎస్సార్ సీపీ సానుభూతి పరులు కొక్కిలిగడ్డలో రాయన వెంకటేశ్వరావుకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. నాగాయితిప్పలో పక్షవాతంతో బాధపడుతున్న గరికిపాటి నాగేశ్వరావును, ఇటీవల మృతి చెందిన అంకిసీడు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదాలకు కారణాలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సింహాద్రి వెంట పార్టీ మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరావు, బీసీ మండల కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరావు, ఎస్సీ మండల కన్వీనర్ చోడాబత్తిన పూర్ణచంద్రరావు, పీఏసీఎస్ చైర్ పర్సన్ గరికిపాటి గోవిందరాజులు, ఎంపీటీసీ సనకా వెంకట రాజేష్‌బాబు ఉన్నారు.